క్లుప్తంగా

వెంకన్న ఆలయంలో విశేష హోమం



పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి చెందిన కొండదిగువ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం హోమం విశేషంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని వేదికపై చక్రపెరుమాళ్లను అధిష్టంపజేశారు. హోమ గుండం వద్ద విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, మండపారాధన, అగ్నిప్రతిష్ఠ, హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులకు స్వామివారి ప్రసాదం అందజేశారు. దేవస్థానం స్థానాచార్యులు టి.పి. రాజగోపాల్ అర్చకులు కె.కె. భార్గవ్ తదితరులు హోమం నిర్వహించారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సబ్బవరం: మండలంలోని సబ్బవరం సెక్షన్–2 పరిధిలోని గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్. రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్బవరం సెక్షన్–2 పరిధిలోని అంతకాపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని 33/11 కేవీతో పాటు 11 కేవీ, అంతకాపల్లి రూరల్ ఫీడర్లలో విద్యుత్ లైన్ల నిర్వహణలో భాగంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ఆయా గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. విద్యుత్ వినియోగదారులంతా సహకరించాలని కోరారు.

తాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు



బోరుకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

పరవాడ: వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని నాయుడుపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో మరమ్మతులకు గురైన బోర్లను గుర్తించి వాటి రిపేర్లు పూర్తి చేసి ప్రజల తాగునీటి అవసరాలు తీర్చుతున్నామని సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య చెప్పారు. నాయుడుపాలెం పంచాయతీలోని వెంకటపతిపాలెం, నాయుడుపాలెం, బండారుపాలెం గ్రామాల్లోని మంచినీటి బోర్లకు బుధవారం మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకువచ్చారు.

మంచి చేశాం.. ఆశీర్వదించండి

- ప్రజా సంక్షేమమే సీఎం వైఎస్ జగన్ ధ్యేయం
- ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్
- అమృతపురం, తవ్వవానిపాలెంలో ఎన్నికల ప్రచారం
- పార్టీలో పలువురి టీడీపీ నేతల చేరిక



అమృతపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్



కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు, అభిమానులు

సబ్బవరం: ఐదేళ్ల పరిపాలన తర్వాత కూడా ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడుగుతున్నామంటే అది కేవలం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేసిన మంచి వల్లే అని ఎమ్మెల్యే, పెందుర్తి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. మండలంలోని అమృతపురం, తవ్వవానిపాలెం గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు అడుగడుగునా ఆత్మీయ స్వాగతం లభించింది.

వాళ్లకు ధైర్యం ఉందా?

అదీప్‌రాజ్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసిందన్నారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేశామని చెప్పి ఓట్లు అడిగే ధైర్యం చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు ఉందా అని ప్రశ్నించారు. ఇప్పుడు మనం తీసుకునే నిర్ణయం మరో ఐదేళ్ల మన భవిష్యత్‌ను నిర్ణయిస్తుందన్నారు. ఇప్పటి వరకూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో పేదల కళ్లల్లో ఆనందం చూశామని.. ఈ ఎన్నికల మేనిఫెస్టోలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆ వర్గాలకు మరింత పెద్దపీట వేశారన్నారు. చంద్రబాబు ఆ మేనిఫెస్టోను కాపీ కొట్టి మరింత పెంచి ఇస్తామని చెప్పి మరోసారి బురిడీ కొట్టించడానికి వస్తున్నాడని.. అతని మాటలు నమ్మితే మునిగిపోవడం ప్రజల వంతు అవుతుందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తమను ఆశీర్వదించాలని అదీప్‌రాజ్ కోరారు.

కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గండి రవి కుమార్, పార్టీ మండల కన్వీనర్ కర్రిబాబు, అమృతపురం సర్పంచ్ బైలపూడి గౌరి, రామారావు, తవ్వవానిపాలెం ఎంపీటీసీ బోకం బాలు, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్ రాజ్, పీఏసీఎస్ డైరెక్టర్ బండ మంజుల, నాయకులు సబ్బవరపు నారాయణమూర్తి, బోకం శ్రావన్, బోకం కాసుబాబు, దెడ్డం ప్రసాదరావు, పల్ల కృష్ణ, బోను గంగునాయుడు, దనిమిరెడ్డి శ్రీనివాసరావు, యడ్ల నాయుడు, స్థానిక నాయకులు గండి సన్యాసిరావు, సింగంపల్లి సన్యాసయ్య, ఉప సర్పంచ్ గండి లక్ష్మి, వెంకటరమణ, చీపురుపల్లి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో ఆకట్టుకున్న కోలాటం

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి ..

తవ్వవానిపాలెం గ్రామంలో పలువురు టీడీపీ నాయకులు ఎంపీటీసీ బోకం బాబు, పార్టీ నాయకుడు బోకం శ్రావణ్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి అదీప్‌రాజ్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో పాలసొసైటీ అధ్యక్షుడు చొక్కాకుల సత్యనారాయణ, గ్రామ వాటర్ బాడీ ప్రెసిడెంట్ బోకం స్వామినాయుడు, మాజీ ఉపసర్పంచ్ డెక్కా సన్నిబాబు, ఆటో యూనియన్ అధ్యక్షుడు బోకం వెంకట రమణ, నాయకులు బోకం దేముడుబాబు తదితరులు ఉన్నారు.

ఎన్నికల పరిశీలకుడిగా జేసీబీ ప్రసాద్



పెందుర్తి: పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని జీవీఎంసీ 93, 94వ వార్డుల వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకుడిగా పార్టీ సీనియర్ నేత జేసీబీ ప్రసాద్‌ను నియమించినట్టు ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ తెలిపారు. ఆయా వార్డుల్లో ఎన్నికల ప్రచారం తదితర అంశాలను ప్రసాద్ పర్యవేక్షిస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఘనంగా మే డే



జెండా వందనం చేస్తున్న ఫార్మాసిటీ కార్మికులు

పరవాడ: మండలంలోని పలు చోట్ల మేడే ను బుధవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం, వాడచీపురుపల్లి కూడలి, దీపాంజలినగర్ కూడలి, పరవాడ సంతబయలు, పరవాడ సినిమాహాలు కూడలి, లంకెలపాలెం, ఫార్మాసిటీలో సీఐటీయూ నాయకులు వై.బాబూరావు, చీపురుపల్లి ప్రసాద్, శ్రీనివాసరావు, గనిశెట్టి సత్యనారాయణలు పతాకావిష్కరణ చేశారు. గనిశెట్టి మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం సాగిన పోరాటాల ఫలితంగా ఎర్ర జెండా పుట్టిందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆర్.శంకర్, డి.దేముడు, రమణి, అమ్మాజీ, వరలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పీవీజీ రాజుకు ఘన నివాళి



పీవీజీ రాజు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఏడీసీ రామచంద్రమోహన్, ఉద్యోగులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం పూర్వ అనువంశిక ధర్మకర్త దివంగత పి.వి.జి.రాజు శత జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. గోశాలలో ఉన్న పి.వి.జి.రాజు విగ్రహానికి దేవదాయశాఖ అడిషనల్ కమిషనర్ కె.రామచంద్రమోహన్, సింహాచలం దేవస్థానం ఈవో ఎస్. శ్రీనివాసమూర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు పేదలకు దుస్తులు, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో దేవనం ఈఈ శ్రీనివాసరాజు, రిటైర్డ్ పీఏ వెంకటపతిరాజు, ఏఈవో హరి, సూపరింటెండెంట్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

102 మంది రక్తదానం



రక్తదాన శిబిరంలో పాల్గొన్న రామరాజు తదితరులు

సింహాచలం: మే డే పురస్కరించుకుని జీవీఎంసీ జోన్–8 బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. 102 మంది రక్తదానం చేశారు. ఏఎస్ రాజా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు. జోన్–8 బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.వి.రామరాజు, కార్యదర్శి శ్రీనివాస్, రమణారెడ్డి, అజిత్ పాల్గొన్నారు.

ప్రచారం.. ముమ్మరం



ఇంటింట ప్రచారంలో ఎంపీపీ వెంకటపద్మలక్ష్మిశ్రీనివాసరావు, నాయకులు

పరవాడ: పెందుర్తి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడుకు మద్దతుగా బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం హోరెత్తించారు.

- పరవాడలో ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మిశ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, గ్రామ ఉప సర్పంచ్ బండారు రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు ఇంటింట ప్రచారం నిర్వహించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా దీప్‌రాజ్ను, అనకాపల్లి ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని పిలుపునిచ్చారు.
- రావాడ శివారు సోమునాయుడుపాలెం గ్రామంలో వైస్ ఎంపీపీ బి.నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, మండల జేసీఎస్ కన్వీనర్ వెన్నల సన్యాసిరావు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. మాజీ ఎంపీటీసీ కావలి రాజు, నాయకులు పల్లా గోవిందు, కావలి వాసు, మరిశా రామారావు, సారిపల్లి మహాలక్ష్మినాయుడు, కోర్ని రామకృష్ణ పాల్గొన్నారు.
- మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌ను, అనకాపల్లి ఎంపీ బూడి ముత్యాలనాయుడులను గెలిపించాలని నాయుడుపాలెం సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మీసీతారామయ్య పిలుపునిచ్చారు. వెంకటపతిపాలెంలో నిర్వహించిన ప్రచారంలో నాయకులు కన్నూరు నరేష్, దొడ్డి రాజేష్, కె.సన్యాసినాయుడు, రొంగలి గంగరాజు పలువురు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



సోమునాయుడుపాలెంలో ఎన్నికల ప్రచారం సాగిస్తున్న పార్టీ నేతలు

93వ వార్డులో..

సింహాచలం: జీవీఎంసీ 93వవార్డు సాయిమాధవనగర్‌లో బుధవారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ పెందుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో 93వవార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దాసరి అన్నపూర్ణ, నాయకులు దాసరి సత్తిబాబు, బండి సత్తిబాబు, అద్దాల రామరాజు, చంటి, రమేష్, మల్లయ్యనాయుడు పాల్గొన్నారు.



కోట్నివానిపాలెంలో ప్రచారం చేస్తున్న భగవాన్ జయరామ్



వెంకటపతిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ నాయకులు

ఫ్యాన్ గుర్తుపై ఓటేయండి

పెందుర్తి: వైఎస్సార్‌సీపీ అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ తరఫున పినగాడి పంచాయతీ కోట్నివానిపాలెంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బయిలపూడి భగవాన్ జయరామ్ బుధవారం విస్తృత ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్‌రాజ్, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కోట్ని శ్రీనివాసరావు, గొరపల్లి అప్పలనాయుడు, కోట్ని రాజారావు, గొరపల్లి సన్యాసిరావు, సాలాపు రమేష్, కొలిమాల శంకర్రావు, కె.దేముడుబాబు పాల్గొన్నారు.

నవరంగ్ కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్‌నాయుడు నియోజకవర్గంలో ప్రచారం చేపట్టారు. బకెట్ గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని కోరారు.

స్వతంత్ర అభ్యర్థి తరఫున..

సబ్బవరం: స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న గుంటూరు వెంకట నరసింహారావు తరఫున మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రాయపుర అగ్రహారం, వంగలి, శిరసపల్లి, నాయనమ్మపాలెం, గొల్లలపాలెం, బంగారమ్మపాలెం, ఆరిపాక గ్రామాల్లో అభ్యర్థి భార్య గుంటూరు భారతి, కుమార్తె పూజితతో పాటు మిగిలిన కుటుంబ సభ్యులు, అభిమానులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఉంగరం గుర్తుపై వేసి వెంకట నరసింహారావును గెలిపించాలని కోరారు.



ఎస్టీకాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గిరిజన నాయకురాలు రాధ తదితరులు



93వవార్డులో ప్రచారం నిర్వహిస్తున్న అజయ్‌రాజ్

ముత్తంశెట్టికి మద్దతుగా ప్రచారం

సింహాచలం: జీవీఎంసీ 98వవార్డు పాతగోశాల వద్ద ఉన్న పునరావాసుల లేఅవుట్‌లోని ఎస్టీకాలనీలో భీమిలి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు మద్దతుగా గిరిజన నాయకురాలు కాశి రాధ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వైఎస్సార్‌సీ భీమిలి అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గిరిజనులకు రాజ్యాధికారం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదే అని కొనియాడారు. దేవాలయాల్లో ఎస్టీలకు ట్రస్ట్‌బోర్డు సభ్యులుగా జగన్‌మోహన్‌రెడ్డి నియమించడం కూడా హర్షణీయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ 239 బూత్ కన్వీనర్ ఆర్.ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు కోరుకొండ నరసింహమూర్తి, సిరెల అప్పారావు, గుడ్ల గురునాథరెడ్డి, కాశి సత్యసాయి, కాశి పార్వతి, భారతి, కాశి పైడితల్లి, స్వాములు, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల సాకారమైన వేళ..

- ఆనందంలో అక్కాచెల్లెమ్మలు
- మండలంలో 870 ఇళ్ల మంజూరు

మనిషి జీవితంలో ప్రధాన ఘట్టం సొంతిల్లు.. దానికి కోసం చెమట చుక్కలు చిందించగా వచ్చిన సొమ్ములో కొంత వెనక వేస్తాం. మరి కొందరు ఈఎంఐల రూపంలో చెల్లింపులు చేస్తారు. అయితే పేదవాడికి సొంత గూడు కలగా మిగల కూడదన్న గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి సొంత గూడు ఉండాలని సంకల్పించింది. ఏకంగా ఇంటి స్థలంతో పాటు ఇల్లు మంజూరు చేసి పేదవాడి సొంతింటి కల సాకారం చేసింది. దీంతో లబ్ధిదారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.



పరవాడ, వెన్నలపాలెం జగనన్న కాలనీ

పరవాడ: ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న సొంతింటి కల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చొరవతో సాకారమైంది. మండలంలోని 8 పంచాయతీల్లోని పేదలకు ప్రభుత్వం 870 ఇళ్లు మంజూరు చేసింది. వాటి నిర్మాణాలకు రూ.8.89 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే 416 ఇళ్లను లబ్ధిదారులు పూర్తి చేశారు. మిగిలిన 454 నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. పరవాడ, వెన్నలపాలెం గ్రామాల లబ్ధిదారులకు కేటాయించిన 290 ఇళ్ల కాలనీ నిర్మాణాలు దాదాపు పూర్తి చేయడంతో గత అక్టోబరులో ప్రారంభించారు. అలాగే తిక్కవానిపాలెం 1లో- 186 ఇళ్లు మంజూరు చేయగా 69 పూర్తయ్యాయి. మరికొన్ని ఇళ్ల నిర్మాణాలను చకచకా పూర్తి చేస్తున్నారు. కలపాకలో- 35 ఇళ్లు, ఈ.బోనంగి-1లో 21, ఈ. బోనంగి2లో- 26, పి.బోనంగిలో-12, పరవాడ 2లో-44, పి.బోనంగి2లో-16 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశారు. జగనన్న కాలనీల్లో విద్యుత్, మంచినీటి సదుపాయాలు, రహదారులు, కాలువల నిర్మాణాలు చేపట్టారు.

గ్రామం	మంజూరైన ఇళ్లు	పూర్తి చేసినవి	వివిధ దశల్లో..
ఈ.బోనంగి-1	44	26	18
ఈ.బోనంగి-2	39	21	18
పి.బోనంగి	84	12	72
పరవాడ-1	290	193	97
పరవాడ-2	88	44	44
కలపాక	91	35	56
తిక్కవానిపాలెం	186	69	117
పి.బోనంగి2	48	16	32
	870	416	454



తిక్కవానిపాలెంలో లబ్ధిదారు నిర్మించుకున్న జగనన్న ఇల్లు



జగనన్న కాలనీలో నిర్మించిన మెటల్ రోడ్డు

కలలో కూడా ఊహించలేదు



మాకు సొంతిల్లు లేదు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దరఖాస్తు చేసుకొన్నాం. ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి రూ.1.80 లక్షలు మంజూరు చేసింది. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో మరి కొంత డబ్బు సమకూర్చుకొని సొంతిల్లు నిర్మించుకున్నాం. మాకు సొంతిల్లు దక్కుతుందని కలలో కూడా ఊహించలేదు. చాలా ఆనందంగా ఉంది. – మహాలక్ష్మి, లబ్ధిదారు, కలపాక

లక్షల విలువైన ఇంటి స్థలం ఇచ్చారు



మాది తిక్కవానిపాలెం గ్రామం. అద్దె ఇంట్లో నివసించేవాళ్లం. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సొంతింటి కోసం దరఖాస్తు చేశాను. మాకు గ్రామంలో లక్షలు విలువైన ఇంటి స్థలం మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి నిధులు ఇచ్చారు. వాటికి కొంత కలిపి అందమైన ఇల్లు నిర్మించుకున్నాం. చాలా సంతోషంగా ఉంది. జగనన్నకు ప్రత్యేక ధన్యవాదాలు. – దూడ మసేనమ్మ, తిక్కవానిపాలెం

అద్దె బాధలు తప్పాయి



మాకు సొంతిల్లు లేక అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నాం. నేను టైలరింగ్ చేస్తాను. మావారు కంపెనీలో ప్రైవేటు వర్కర్‌గా పనిచేస్తున్నాడు. సొంతింటి కోసం గత ప్రభుత్వంలో దరఖాస్తు చేసినా ఫలితం దక్కలేదు. 2019లో వలంటీరు ఇంటికి వచ్చి దరఖాస్తు నింపి సొంతింటి కోసం దరఖాస్తు చేయించింది. దరఖాస్తు చేసిన వెంటనే ప్రభుత్వం మాకు ఇల్లు మంజూరు చేసి మెటీరియల్ సరఫరా చేసింది. జగనన్న దయతో సొంతింటి కల సాకారమైంది. అద్దె బాధలు తప్పించిన జగనన్నే మా దేవుడు. – చిన్ని, లబ్ధిదారు, వెన్నలపాలెం

'కార్మిక శక్తిని తక్కువ అంచనా వేయొద్దు'



దీక్ష శిబిరం వద్ద నినాదాలు చేస్తున్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: కార్మిక శక్తిని తక్కువ అంచనా వేయొద్దని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తామన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 1175వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఎల్‌ఎంఎంఎం, ఎస్‌బీఎం కార్మికులు కూర్చుని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముందుగా కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని దీక్షా శిబిరం వద్ద జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.